Reg No. M. 3152

# జమీన్ రైతు

ప్రతి శుక్రవారము ప్రకటింపబడును

సంపుటం 6
సంచిక 2

నెల్లూరు 15-3-35 - శుక్రవారము.

సం॥చందా 4-0-0.

త్వరలో వచ్చుచున్నది!! కలకత్తా తేది నిరీక్షింపుడు!!!

కాళీ ఫిలింకంపెనీవారిచే
ఆర్. సి. ఎ. ఫొటొ ఫోన్ యంత్రము మీద
తయారుకాబడిన
భక్తిరసప్రధానమగు అపూర్వ తెలుగు టాకీ

## శ్రీకృష్ణ తులాభారం

ఆంధ్ర తెలుగు రంగములయందు తమ మృదు మధుర గాన, అత్యద్భుత నటనా కౌశల్యములందు నిరుపమాన ప్రఖ్యాతిగాంచిన అసమాన నటసమ్మేళనముతోడను, నేత్రానందకరములగు అపూర్వ దృశ్యములతోడను, కన్నులుమిరుమిట్లుగొలుపు సెటింగులు దుస్తులతోడను, తయారుకాబడినది. గ్రామఫోనురికార్డులందు తనగానమాధుర్యముచే ఆంధ్రప్రజాదరణమును చూరగొనినపాటలన్నియు యిందుపాడబడి, ఆంధ్ర[illegible]ల కెంతయు అపూర్వకీర్తి బడయజేసిన,

రంగమార్తాండ కపిలవాయి రామనాథశాస్త్రిగారు (నారద)

| | |
|---|---|
| కృష్ణ:—యస్. [illegible]ంగుగారు [మైలవరంకంపెనీ] | సత్య:— మిస్. బుష్పేందుమణి [బెజవాడ] |
| అకౄర:—యస్. [illegible] లక్ష్మణస్వామిగారు [కాకినాడ] | రుక్మిణి:— ,, డి. సభారంజని [గుంటూరు] |
| వసంతక:—ఆంధ్రచార్లి చాప్లిన్. జి. జోగినాథంగారు [కాకినాడ] | రాధ:— ,, ప్రేమలత |
| వసుదేవ:—ఆర్. వెంకట్రామయ్యగారు [కాకినాడ] | నళిని:— ,, లక్ష్మీరాజ్యం [బెజవాడ] |
| ఇంద్ర:—డి. [illegible] శాస్త్రిగారు [చికాకోలు] | మిత్రవింద:— ,, డి. కాంచనమాల [తెనాలి] |
| సాత్యకి:—టి. [illegible] సోమయాజులుగారు బి. కాం. | సచీదేవి:— ,, పి. సీతారాం. |
| బలరాం:—[illegible]మంతరావు గారు [బెజవాడ] | |

టాపికల్ సీనులు:- { అర్ధోదయం 10 లక్షలజనం—కాళిఘట్టం దక్షిణేశ్వరదేవాలయం— రామకృష్ణపరమహంసబేలూరుమట్ - బెనారస్ సిటీ—కాశీదేవాలయం— కలకత్తా—హుగ్లీనది, గంగానది పవిత్రసీనులు చూపబడును.

ఫిలిం కావలసినవారు సోలప్రొప్రైటర్లు గుప్త అండ్ కంపెనీ వారికి వ్రాయవలెను. ఎం. ఎస్. ఆర్. ఎ. గుప్త,
మేనేజింగు డైరెక్టరు, 8 రంబుదాసు వీథి, జి. టి. మద్రాసు.

మార్చిలలో నెల్లూరు, తెనాలి, బెజవాడ, కాకినాడ, విజయనగరం [illegible]పట్టణములలో ప్రదర్శింపబడును.

డైరెక్టర్లు:-ముఖర్జి, రాజారావుగార్లు.

60 క్షేత్రములు 67 రోజులు ప్రయాణము రు 115 లు టిక్కెట్టు.

# యాత్రా స్పెషల్

## ఎక్కడనుండి, ఎప్పుడు:—25-4-35 నెల్లూరునుండి బైలుదేరును

గూడూరు, నాయుడుపేట, సూళ్లూరుపేట, స్టేషనులలో మాత్రం యాత్రికులు ఎక్కుటకొరకు ఈ బండి నిలుచును. మద్రాసువారు 27—4—35 తేది ఉదయమున రాయపేట స్టేషనులో బండి ఎక్కవచ్చును. నెల్లూరుకు ఉత్తరమునుండి వచ్చువారు నెల్లూరు స్టేషనుకు ముందుగనే రావలెను.

**టిక్కెట్లు:**—3 క్లాసు చార్జి రు 115 లు, 2 క్లాసు చార్జి రు 240 లు. రెండవతరగతి ప్రయాణీకులు మాత్రం కొన్ని క్షేత్రములలో చెల్లించవలసిన యాత్రాపన్ను రైల్వేకంపెనీవారి లెక్కప్రకారం బండి బైలుదేరునప్పుడు స్టేషనువద్ద సుమారు రు 5 లకు లోపల చెల్లించవలసియుండును.

3 సం॥లకు లోబడిన బాలురకు చార్జిలేదు. 12 సం॥లకు లోబడిన వారికి అర్ధచార్జీ మాత్రమే.

**భోజనవసతులు:**—67 రోజులకు మొత్తముగా భోజనటిక్కెట్లు కొన్నవారికి

| | | | | | |
|---|---|---|---|---|---|
| రోజు 2 పూటలకు | రు 35-0-0 లు | ... | టిఫిన్ కారియర్‌లో 2 పూటలకు | | రు 60-0-0 లు |
| రోజు 1 పూటకు | రు 20-0-0 లు | ... | డిటో | 1 పూటకు | ,, 35-0-0 లు |
| పూట 1-కి | రు 0- 5-0 లు | ... | డిటో | పూట 1-కి | 1-కి 0- 8-0 లు |

12 సం॥లకు లోబడిన వారికి అర్ధ చార్జీలు.

శుచిపరులైన ఆంధ్రబ్రాహ్మణులు మడితో వంటజేసి వడ్డింతురు. నెల్లూరు బియ్యము, మంచినెయ్యి, తాజావస్తువులు ఉపయోగింపబడును. పర్వదినములలో ఉపవాస ముండదలచుకొన్నవారు ముందుగాచెప్పిన భోజనమునకు బదులు ఫలహారములు సప్లయి చేయబడును. వంట జేసుకొను వారికి బియ్యము, పప్పు, నెయ్యి, కూరలు వగైరా పదార్థములు కావలసిన వారికి ఖరీదుకు అమ్మబడును.

—: యాత్రల వివరము :—

| తేది. | స్థలము. | బండినిలుచు దినములు. |
|---|---|---|
| | 1935 సం॥ ఏప్రెల్ నెల | |
| 25 | నెల్లూరు (బయలుదేరుట) | |
| 26 | మద్రాసు | 1 |
| 27 | తిరువళ్లూరు | 1 |
| 28 | కంచి | 1 |
| 29 | చిదంబరం | 1 |
| 30 | కుంభకోణం (కావేరినది) | 1 |
| మే 1,2 | రామనాడ్ (దర్భశయనం నవపాషాణం) | 2 |
| 3 మొ 7 వ | రామేశ్వరము (ధనుష్కోటి సేతువ పాంబన్) | 5 |
| 8 | మధుర (వేగావతీనది) | 1 |
| 9,10 | తిరుచునాపల్లి (శ్రీరంగం జంబుకేశ్వరం) | 2 |
| 11 | తిరుపతి | 1 |
| 12 | తుంగభద్ర (కృష్ణభీమాసంగం) | 1 |
| 13,14 | పండరీపురం (చంద్రభాగనది | 2 |
| 15 | పూనానగరం | 1 |
| 16 | నాశిక (పంచవటి త్ర్యంబక) | 1 |
| 17 మొ 19 వ | బొంబాయి | 3 |
| 20 | సూరత్ (తపతీనది) | 1 |
| 21 | బ్రోచి (నర్మదానది) | 1 |
| 22 | బరోడా (విశ్వామిత్రి) | 1 |
| 23 మొ 24 వ | ద్వారక (బైట్ ద్వారక) | 2 |
| 25 | సబర్మతి (మహాత్ముని ఆశ్రమము) | 1 |
| 26 | అహమ్మదాబాదు | 1 |
| 27 | ధాకోర్ (శ్రీకృష్ణ తులాభారం) | 1 |
| 28 | ఉజ్జయిని (సిప్రానది) | 1 |
| 29 | భూపాల్ | 1 |
| 30 | గ్వాలియర్ (లండన్ పట్టణమునకు సమానము) | 1 |
| 31 జూన్ 1 | ఆగ్రా (తాజ్ మహల్ కోట యమునా) | 2 |
| 2,3 | మధుర (గోకులబృందావనం-గోవర్ధనం) | 2 |
| 4,5 | ఢిల్లి (శ్రీచక్రవర్తిగారి సింహాసనదర్శనం) | 2 |
| 6,7 | హరిద్వారం (హృషీకేశం లక్ష్మణఝూల) | 2 |
| 8 | లక్నో (నైమిశారణ్యం-గోముఖి లక్ష్మణపురి) | 1 |
| 9 | అయోధ్య (సరయూనది) | 1 |
| 10 మొ 12 వ | ప్రయాగ (అలహాబాద్ త్రివేణీసంగం) | 3 |
| 13 మొ 21 వ | శ్రీ కాశీక్షేత్రం | 9 |
| 22 మొ 23 వ | గయ (ఫల్గుణి-బుద్ధగయ) | 2 |
| 24 మొ 26 వ | కలకత్తా (హుగ్లీనది) | 3 |
| 27 మొ 28 వ | శ్రీజగన్నాథం (సముద్రస్నానం) | 2 |
| 29 | సింహాచలం | 1 |
| 30 | రాజమండ్రి (గోదావరి) | 1 |
| జూలై 1 | బెజవాడ (కృష్ణానది) | 1 |
| 2 | నెల్లూరు | |
| | రోజులు | 67 |

—: టిక్కెట్లుఅమ్ము ప్రతినిధులపేర్లు :—

నెల్లూరు.—పొత్తూరు లక్ష్మయ్యశెట్టి, చంద్రా అండ్ కంపెనివారు,
పెనుబోలు శేషయ్యశెట్టి, తన్నీరు వెంకటాద్రులు శెట్టిగార్లు, స్టోన్‌హౌస్‌పేట,
నూనె జగ్గయ్యశెట్టిగారు, నవాబుపేట.
కాంద్ర బలరామిరెడ్డిగారు, పొట్టింపాడు అండ్ రంగనాయకుపేట.
కొడవలూరు—శ్రీ జయలక్ష్మి రైస్ ఫ్యాక్టరివారు,
నార్తురాజుపాళెం—పాలిచెర్ల రామిరెడ్డిగారు.
సంగం—అదూరు వెంకటసామి గుప్తగారు.
చిరువెళ్ల అమీన్ ఆత్మకూరుతాలూకా—విప్పగుంట జగన్నాథంగారు,
ఇందుకూరు—యరబోలు రామచంద్రారెడ్డిగారు.
పొట్టియిస్కపల్లి—చీదెళ్ళ రంగయ్య శెట్టిగారు.
కోవూరు—శ్రీకృష్ణవిలాస్ రైస్‌మిల్లువారు.
కోదూరు—దుగ్గి పద్మనాభయ్య శెట్టిగారు.
ఊటుకూరు—నిడిముసిలి సుబ్బారెడ్డిగారు.
మద్రాసు 31 నారాయణమొదలివీధి. పూరా జగన్నాథం శెట్టిగారు, జి. డి. ఎ. ఆర్. ఎ [ఆడిటర్] అండ్ అకౌంటెంట్.
కావలి—టంగుటూరు అశ్వత్థనారాయణశెట్టిగారు, పాపుకీపరు.
కందుకూరు—బొమ్మిశెట్టి లక్ష్మీనరసింహం శెట్టిగారు.
కనిగిరితాలూకా—యన్నమూరు నరసయ్యశ్రేష్టిగారు, పెదఅలవలపాడు.
గౌరవరం—మేదరమిట్ట రంగారెడ్డి,
పి. డబ్ల్యు. డి. అండ్ ఎస్. ఎఫ్. కంట్రాక్టర్ కావలి తాలూకా.
సూళ్లూరుపేట—కాళంగి సుబ్రమణ్యం శెట్టిగారు.
నాయుడుపేట—దేవతా చెంచుసుబ్బయ్యశెట్టిగారు
గూడూరు-గుంపెర్ల చెంచురామయ్యశెట్టిగారు,షాపుకీపరు.

## ఇతర వివరములు

ప్రయాణము రాత్రిపూట. పగలులు క్షేత్రము చూచుట. రాత్రులు నిద్రాభంగములేదు.

ప్రయాణము సౌఖ్యవంతముగా నుండును. జంక్షనులలో బండ్లు మారనవసరములేదు. మితము ప్రకారమే టిక్కెట్లు అమ్మబడును.

5-4-1935 తేది సాయంత్రములోపల ప్రయాణ టిక్కెట్లు, భోజనటిక్కెట్లు, కొనవలెను. 6 తేది ఉదయములో టిక్కెట్ల అమ్మకమునిల్పివేయబడును.

మంచి అనుభవజ్ఞులు, సమర్థులగు వారిచే ఈ బండి బైలుదేరుటచే, ప్రయాణీకులకు ఏ యిబ్బందియు నుండదు. వస్తువులు భద్రముగానుండును. తపాలా సౌకర్యము లుండును. బహిష్టగు స్త్రీలకు ప్రత్యేకగది అమర్చబడును.

25—3—1935 తేది సాయంత్రములోపల మీ టిక్కెట్టు సొమ్ము పూర్తిగాగాని లేక వాల్యవంతుగాని మీ సమీప ప్రతినిధులవద్ద చెల్లించి టిక్కెట్టుపై మీపేరు వ్రాయించుకొని పదరు టిక్కెట్టు నెంబరున్ను, మీరు చెల్లించిన ప్రతినిధిగారి పేరున్ను మరుదినమే మాకంపెనీకి పోస్టుద్వారా గాని, సమక్షముననగాని తప్పక తెలుపవలెను. మీకు సీటు రిజర్వుచేసి ఉంచెదను. (ఇది ముఖ్యమైనది) పదరు తేదిలోపలనే ఒకేతూరి 10 టిక్కెట్లు కొన్నవారికి మాత్రమే 25—4—1935 తేదిన నెల్లూరు స్టేషనులో బండి బైలుదేరుటకు 1½ గంటల ముందు రు 20 ల వంతున బహుమతులు యివ్వబడును.

కైంటేబిలు బండి బైలుదేరునప్పుడు అందరికి యివ్వబడును. ఏర్పాటుకంటె హెచ్చుటిక్కెట్లు అమ్మబడవు. కావున వెంటనే త్వరపడకున్న ఆశాభంగముగలుగును.

యాత్రికులారా! ప్రయాణము చేయువారు అందరు మీ దేశస్థులు, భాష తెలిసినవారు, ఇరుగు పొరుగువారు, చిరపరిచితులు ఒకే బండిలో ప్రయాణము చేయువారు మీకు సాంగత్యము లభించుట, తోడుకొరకు వృధాఖర్చు పెట్ట నవసరము లేకుండుట, రు 115 ల టిక్కెట్టుతో 67 దినాలలో 60 పుణ్యక్షేత్రములు సందర్శించుట, జంక్షనులలో మారనవసరం లేకుండా, కూలీలఖర్చులు వగైరా శ్రమలు లేకుండుట, ఈ యాత్రాస్పెషలువల్ల మీకు కలుగుచున్నవి. కావున ఈ స్వల్ప ఖర్చుతో ఎక్కువ సౌకర్యముల ననుభవింతురని ప్రయాణీకుల నాహ్వానించుచున్నాము.

ఉత్తర ప్రత్యుత్తరములు వివరములకు ఈ క్రింది చిరునామాకు వ్రాయవలెను.

కె. వి. రాజరత్నం నాయుడు బి.ఎ., ఆంధ్రా స్పెషల్ టూరింగు ట్రెయిన్ సిండికేటు,
ట్రెయిన్ మేనేజింగు ఏజెంటు, హాస్పిటల్‌రోడ్డు, సంతపేట నెల్లూరు.

# గోవాడ పశుప్రదర్శనము-సంత.

రైతు పతాకోత్సవము.

## రైతు మహాజన సభ.

3—3—35 వ తేదిన మహాశివరాత్రి ఉత్సవము సందర్భమున గోవాడ పశుప్రదర్శనము జరుపబడెను. జాతీయ చర్మ, వార పరిశ్రమలు ఇతర వ్యావసాయక పరికరములు ప్రదర్శనమున ప్రదర్శింపబడెను.

శ్రీయుత గోగినేని రంగనాయకులు చౌదరి బి.ఎ.బి.ఎల్., గారు ప్రదర్శన ప్రారంభోత్సవమును జరిపిరి.

11 గంటలకు రైతు పతాక మహోత్సవమును కూడ రంగనాయకులు చౌదరి గారే జరిపిరి. ప్రదర్శనమునకు అనేక ప్రాంతముల నుండి రైతులు అత్యుత్సాహముతో తమ పశువులను తోడ్కొని వచ్చిరి. రయితులా వారు చూపిన ఉత్సాహ మనుపమానము.

సాయంత్రము 4 గంటలకు రైతుమహాసభ కూడెను.

ఆసభకు శ్రీ గద్దె రంగయ్యనాయుడుగారు అధ్యక్షత వహించిరి. ఆహ్వాన సంఘాధ్యక్షులగు శ్రీయుత ఆలపాటి సూర్యనారాయణ చౌదరిగారు నేటి రైతుసమస్యలన్నిటిని విపులీకరించి రైతు కర్తవ్యమునుగూర్చి ప్రబోధించిరి.

శ్రీ గద్దె రంగయ్యనాయుడుగారు పశుప్రదర్శనముయొక్క ఆవశ్యకతలనుగూర్చి విపులముగ ముచ్చటించుచు రైతు నేటి చక్రమాంద్యమునుండి ఎట్లు ఆర్థిక స్వాతంత్ర్యమును పొందవలెనో వివరించిరి. విదేశ దిగుమతులను గురించియు, కిస్తురెమిషను గురించియు, మార్కెట్లందు రైతులకు జరుగుచున్న అన్యాయములను ఆయన ఏకరువు పెట్టెను. రాయలసీమ క్షామ నివారణకు, శ్రీ బొల్లిని మునుస్వామి నాయుడుగారి స్మారకనిధికి విరాళములీయ వలసినదిగా రైతులనాయన యుపన్యాసాంతమున హెచ్చరించెను.

4 వ తేది ఉదయమున శ్రీయుత గద్దె రంగయ్యనాయుడుగా రధ్యక్షతను సమావేశమైన సభలో బహుమానములు పంచిపెట్టబడెను.

### పోటీలు — బహుమతులు.

శ్రీయుత గద్దె రంగయ్య నాయుడుగారి అధ్యక్షతక్రింద నేర్పడిన ఉపసంఘమువారిచే పరీక్షింపబడి ఈ క్రింది రీతిగా బహుమతులు నిర్ణయింపబడి పంచిపెట్టబడెను.

పశువులకు

పట్టులో- మొదటి బహుమతి- వెండిగంట.
శ్రీఅయినంపూడి బసవయ్యగారి యెద్దునకు (కానుమూరు.)

రెండవ బహుమతి — వెండిగిల్టు గంట.
శ్రీ బొర్రా వీరయ్యగారి ఎద్దునకు (యడ్లపల్లి)

ఉనికి చారలలో - మొదటిబహుమతి- వెండిపతకము.
కొంగంటి శివయ్యగారి యెద్దునకు (తెనాలి.)

రెండవ బహుమతి — వెండి పతకము.
మండవ వీరరాఘవయ్యగారి యెద్దునకు (గోవాడ.)

మూడవ బహుమతి — వెండిపతకము.
మండవ సుబ్బరామయ్యగారి యెద్దునకు (గోవాడ.)

అవునకు వెండిగొలుసు
ఆరమళ్ల రామస్వామిగారి అవునకు

కోడెదూడలకు మొదటి బహుమతి- వెండి మువ్వ.
ఆరమళ్ల రామస్వామిగారి దూడకు (యడ్లపల్లి.)

రెండవ బహుమతి - వెండిగిల్టు మువ్వ.
గవర్నమెంటు లాంఫారంవారి దూడకు.

జాతీయ చర్మ పరిశ్రమలకు.

మొదటి బహుమతి వెండికత్తి.
కొత్రపల్లి వీరయ్యగారికి (ఆదిఆంధ్ర-పచ్చలతాడిపర్రు)

రెండవ బహుమతి- వెండిఆర.
కొండమూడి సామియేలుగారికి (ప్యాపర్రు.)

వ్యవసాయ పరికరములకు

మొదటి బహుమతి వెండిపతకము.
కన్నెగంటి సూర్యనారాయణరావుగారికి (అయితానగరము.)

రెండవ బహుమతి వెండిపతకము.
తుమ్మల పున్నయ్య గారికి.

బండికి వెండిపతకము.
కోనేటి నాగభూషణము చౌదరిగారికి (అంగలకుదురు.)

—స్వకీయ విలేఖరి.

# తిరుపతి దేవస్థాన కమిటి సమావేశము.

కొండకు రైలువేయ తీర్మానించుట.

## తిరుపతి ప్రాశస్త్యనాశనారంభము.

తిరుపతి దేవస్థాన కమిటీ సమావేశము ఫిబ్రవరి 21 తేదీ జరిగెను. తిరుపతికొండకు రైలు వేయు విషయం చర్చకువచ్చెను. తిరుపతి మున్సిపల్ ఛేర్మనుగారు రైలు వేయకూడదని ప్రజలు తయారుచేసిన మహాజరును, మునిసిపాలిటివారు రైలుకు ప్రతికూలముగ కావించిన తీర్మానమును కమిటీవారి కందజేసిరి. టి. కె. టి. వీరరాఘవాచార్యులు గారును, వి. రఘునాథరెడ్డి గారును రైలు వేయకూడదని తీవ్ర ప్రతిఘటనచేసిరి. కమిషనరుగారు రైలువేయుటకు అనుకూలముగ నుండిరి. ఓటు పెట్టబడి 4-2 ఓట్లతో రైలువేయవలయునని తీర్మానించబడెను.

కొండకు రైలువేసినచో తిరుపతి పాడుబడుట నిశ్చయము. అనేక లక్షలు వ్యయపరుపబడి కొండదోవకు యెలక్ట్రిక్కు లైట్లు వేయబడినవి. మైసూరు మహారాజు, హంపీ విజయనగర సంస్థానాధీశులు, చంద్రగిరిరాజ కుటుంబీకులు, కార్వేటి నగర సంస్థానాధీశులు, కట్టించిన ప్రాచీన గోపురములు, మంటపములు, కానాలు, దేవస్థానాలు దోవపొడుగునను కలవు. రైలుపడిన ఇవి యన్నియుపాడుబడును. వేలకొలది కూలీలకు జీవనోపాధితొలగును, వేలకొలది దారిప్రక్కనుండు దివ్యగాంధ్ర నోటపుట్టపడును. పైపెచ్చు రైలు మార్గము తిరుపతి శేషాచెల మహాత్మ్యములో నిర్ణయింపబడియుండు మార్గమునకు విరుద్ధముగ నున్నది.

సివిలు కోర్టులో దావావేసి రైలువేయకుండా చేయుటకు ప్రయత్నములు జరుగుచున్నవనియు తెలియుచున్నది. కమిటీవారు పునరాలోచన సల్పి రైలు వేయువలయునను తీర్మానమును, రద్దుగావించుకొనుట కర్తవ్యము. లేనిచో తిరుపతికి మహాపకారము చేసినవారగుదురు.

జి. శేషరాజశర్మ.


## విజయలక్ష్మీ జనరల్ అష్యూరెన్సు కంపెని లిమిటెడ్
హెడ్డాఫీసు:—మద్రాసు

ఛేర్మను
సామి వెంకటాచలం శెట్టిగారు, ఎం. ఎల్. ఎ.
మేనేజింగు ఏజంట్లు:
మెసర్సు పున్నయ్య, చెంచయ్య అండ్ కంపెని లిమిటెడ్.

| | |
|---|---|
| అథరైజుడు మూలధనము | రు. 5, 00, 000 |
| జారీచేయబడి వాటాలు మొత్తం | 1, 10, 000 |
| చెల్లించిన మూలధనం | 1, 05, 000 |

| | 1933 | 1934 (7 నెలలకు మాత్రిమే) | ... మొత్తం. |
|---|---|---|---|
| ప్రపోజల్సుచేయబడినవి | 10,20,000 | 16,10,000 | 26,30,000 |
| జారీచేయబడినపాలసీలు | 7,02,000 | 13,00,000 | 20,02,000 |

కరెన్సీ కంట్రోలరువద్ద రు 52,000లను గవర్నమెంటు బాండులమూలమున, పాలసీదారుల సెక్యూరిటీకొరకై యుంచడినది.

ప్రతిచోటను పలుకుబడిగల ఏజంట్లుకావలెను. మంచికమీషను యివ్వబడును.

వివరములకు:—

మేనేజరు
విజయలక్ష్మి జనరలు అష్యూరెన్సు కంపెని, లిమిటెడ్,
మద్రాసు.



పండిత డి. గోపాలాచార్యులువారి

## జీవామృతము

ప్రస్తుత కాలములో అలసటచే ఆరోగ్యము చెడి, కృశించి, పటుత్వముతప్పి, నరముల దుర్బలత్వముచేతను, శిరోభారము, పిత్తవికారముచే బాధపడుచున్నారు. ఈవ్యాధులు శరీరమునందు నాటుకొనుటకు ముందుగనే వాటినిపారద్రోలవలెను. దీనికి జీవామృతమొక్కటే శరణ్యము. అది అతి త్వరితముగ రక్తమును వృద్ధిచేసి, నరములను బలపరచి, నష్టమయిన జవసత్వమంతయు కలుగజేసి, మాతృశక్తి, ఉల్లాసము కల్గించి, సంపూర్ణారోగ్యవంతులుగ చేయును.

ప్రతిషాపులో దొరకును: పెద్ద సీసా రు 3—4—0.
చిన్న సీసా రు 1—12—0.

తయారు చేయువారు: ఆయుర్వేదాశ్రమము
పోస్టుబాక్సు నెం 287, మద్రాసు



## యిల్లాలు కావలెను.

మంచికులము, 28 సం౹ కు లోబడిన వయస్సు, చక్కదనము, సుగుణము కలిగిన యువతికావలెను. ఆమె హయ్యర్ గ్రేడ్ గాని, లోయర్ గ్రేడ్ గాని పరీక్షయి యుండవలెను. లేదా సుందరవతిగాయున్నచో విద్యలోపమున్నను పర్వాలేదు. ఆమె వరునితోటి రంగూనులో యుండుటకు యిష్టపడవలెను. సమ్మతిపడినవారు వెంటనే ఫోటో పంపవలెను. వివరములకు ఈక్రింది చిరునామాకు వ్రాయవలెను.

జమీన్ రైతు
గాంధిరోడ్డు, నెల్లూరు.

